రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త





ఫ్యాక్టరీ నుంచి సరఫరా అవుతున్న రసాయన వ్యర్థ జలాలు

కాలుష్యపు కోరల్లో మహేశ్వరం పరిసర గ్రామాలు

ఐడిఏ మంఖాల్ కంపెనీల నుండి రసాయన వ్యర్థాలు

విష వాయువుల దుర్వాసతో ప్రజారోగ్యానికి తూట్లు

రావిరాల పెద్ద చెరువూ కలుషితం- ప్రాణాలు కోల్పోతున్న మూగజీవాలు

చెరువు నీటి వినియోగంతో పంటలు- పాడవుతున్నాయని రైతులు ఆవేదన

తక్షణం చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**మహేశ్వరం, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కాలుష్యపు కోరల్లో మహేశ్వరం, మంఖాల్, తుక్కు గూడ, రావిరాల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఐడిఏ మంఖాల్ కంపెనీల నుండి వెలువడే విషపూరిత కెమికల్ నీరు, వాయు కాలుష్యం మహేశ్వరం ప్రాంత ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తోంది. రాత్రి వేళల్లో విషపూరిత వాయు కాలుష్యాన్ని వెదజల్లి ప్రజల ప్రాణాలతో కంపెనీ యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయి. తుక్కుగూడ- మహేశ్వరం రూటులో కెమికల్ నీటి దుర్వాసతో ఊపిరాడని పరిస్థితి నెలకొంటోందని వాహనదారులు, ప్రజలు, మహేశ్వరం చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. ఈ మార్గంలో నిత్యం వందలాది మంది రాకపోకలు చేస్తారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీల వంటి ప్రముఖులు సైతం ఈ మార్గం గుండానే ప్రయాణిస్తారని.. విష వాయువుల వలన ప్రజారోగ్యం దెబ్బతింటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు,

మిగతా 4లో

### రోగాల పాలవుతున్నాం

కాలుష్యం వెదజల్లే కంపెనీలపై చర్యలు తీసుకోవాలి. ఐడిఏ మంఖాల్ నుండి వస్తున్న కాలుష్యపు నీరు రావిరాల పెద్ద చెరువులో కలిసి చెరువు పూర్తిగా కాలుష్య మయంగా మారింది. చెరువులో నీటిని మూగజీవాలు తాగడం లేదు. చేపల వేట కోసం చెరువులోకి దిగితే చర్మవ్యాధులు, దద్దుర్లు ఎక్కువగా వస్తున్నాయి. ఈ విషవాయువుల తోటి అనేకసార్లు రోగాల బారిన పడుతున్నాం. మత్స్యశాఖ అధికారులు రావిరాల చెరువు కాలుష్యం అయిందని చెబుతున్నారు.. కానీ కాలుష్యాన్ని వదిలే కంపెనీలపై చర్యలు తీసుకోలేకపోతున్నారు.

**- గుంటి గణేష్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు**



## ఇల్లు కట్టాం.. బిల్లు ఇవ్వరేం!

తలకొండపల్లి మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఆవేదన

200 మందికి ఇచ్చాం.. మిగిలిన వాళ్లకీ త్వరలో ఇస్తాం : ఎంపిడివో

**తలకొండపల్లి, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించటంలో జాప్యం జరుగుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో తాము చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని.. బిల్లులు మంజూరు చేస్తే ఒడ్డున పడతామని వేడుకుంటున్నారు. వెల్జాల్, చుక్కాపూర్, తలకొండపల్లి, పడకల్, ఖానాపూర్, లింగారావుపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఈ మేరకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పేదోడి సొంతింటి కల నేరవేర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. మండలంలో 32 గ్రామ పంచాయతీలకు మొదటి విడతగా 606 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో 480 మంది లబ్ధిదారులు ఇళ్ల పనులను నప్రారంభించారు. ఇందులో 359 ఇళ్లకు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 157 ఇళ్లు గోడలు వరకూ నిర్మించగా..50 ఇళ్లు స్లాబ్ లెవల్లో ఉన్నాయని అధికారిక రికార్డు లు చెబుతున్నాయి. మూడు ఇళ్లు పూర్తిస్థాయిలో పూర్తి చేసుకుని గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరో 58 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి వెనుకంజ వేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మండలంలోని వెల్జాల్, చుక్కాపూర్, తలకొండపల్లి, పడకల్, ఖానాపూర్, లింగారావుపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులు తమ ఇంటి పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల స్థానిక ఎన్నికల కోట్ అమలులోకి రావడంతో నిలిచిపోయిన ఇళ్ల పనులు ప్రస్తుతం ఎన్నికలు వాయి దా పడటంతో మళ్లీ ఊపందుకున్నాయి. గ్రామాల్లోని

మిగతా 4లో







కర్నూల్‌లో జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఉదంతంతో జిల్లా వాసులు ఉల్లిక్కి పడ్డారు. బస్సులో అగ్ని ప్రమాద ఘటనలు గతంలో జరిగినా.. అవే పునరావృతం అవుతంఉటం దారుణమని మండిపడుతున్నారు.

## గుణపాఠాలేవీ?

ట్రావెల్స్ ట్రబుల్స్ ఇంకెంత కాలం?

నిబంధనలకు పాతరేసి పరుగులు- ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ ఎగవేత

ప్రజల ప్రాణాలు బలితీసుకుంటున్నా ఉదాసీనతేనా?

నిబంధనలు పాటించని బస్సులపై కనీస తనిఖీలు శూన్యం

కావేరి బస్సు ప్రమాద ఘటనపై సర్వత్రా ఉలికిపాటు

నిర్లక్ష్యం చేస్తే హత్యానేరం : మంత్రి పొన్నం

వికారాబాద్ జిల్లాలో 60 ప్రైవేటు బస్సులపై నిఘా

కదులుతున్న అధికార యంత్రాగం

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

క్షేమంగా వెళ్లి..లాభంగా రండి అంటూ దూర ప్రయాణం చేసేవారిని పెద్దలు దీవిస్తుంటారు. కానీ ప్రస్తుత ప్రయాణం క్షేమం మాట అటుంచితే క్షణ క్షణం భయంకరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు చాలా వరకు నిబంధనలకు పాతర వేసి బస్సులు నడుపుతున్నారు. బస్సుల కండీషన్, సుశిక్షితుడైన డ్రైవర్, వాహనాల ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, మితిమీరిన వేగం తదితర అంశాలపై ట్రావెల్స్ యజమానులు పెద్దగా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అంతర్ రాష్ట్ర సర్వీసులలో తక్కువ వేతనంతో డ్రైవర్లను నియమించుకుంటున్నారు. దానివల్ల తరచూ ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. జాతీయ రహదారులపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తరచూ భారీ ప్రాణనష్టం వాటిల్లుతోంది. తాజాగా కర్నూలు వద్ద గురువారం రాత్రి జరిగిన సంఘటనలో 20 మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతి అయ్యారు. మృతుల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రయాణికులు కూడా ఉండటం విషాదకరం.

**రోజూ 700కు పైగా ట్రావెల్స్ బస్సులు**

హైదరాబాద్ నుంచి బెంగుళూరు, తిరుపతి, వైజాగ్, విజయవాడ, చెన్నై, ముంబాయి తదితర దూర ప్రాంతాలకు రోజూ సుమారు 700 ట్రావెల్స్ బస్సులు నడుస్తున్నట్లు సమాచారం. రాజకీయ నేతలకు చెందిన ట్రావెల్స్ బస్సులే అధికంగా ఉన్నాయి. ఈ బస్సులను తనిఖీ చేసేందుకు రవాణాశాఖ అధికారులు వెనకంజ వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. తరచూ పలు ట్రావెల్స్ సర్వీసులు జాతీయ రహదారులపై కాకుండా చేవెళ్ల, వికారాబాద్, తాండూరు మీదుగా కర్నాటక, రాయలసీమ ప్రాంతాలకు నడుస్తున్నాయి.

**స్లీపర్ కోచ్‌లలో ప్రయాణం మరీ ప్రమాదకరం**

కెపాసిటీకి మించి ప్రయాణికులను తరలిస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. స్లీపర్ కోచ్‌లలో ప్రయాణం మరీ ప్రమాదకరమని చెబుతున్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నప్పుడే ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారు.

**త్వరగా చేరటం కోసం 120 కి.మీ వేగంతో దౌడు**

జాతీయ రహదారులపై వెళ్లే ట్రావెల్స్ బస్సులను గంటకు 100 నుంచి 120 వేగంతో నడుపుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లను నియమించాలి. ప్రతి మూడు, నాలుగు గంటలకు ఒకసారి డ్రైవర్‌కు రెస్ట్ ఇచ్చి అదనపు డ్రైవర్‌కు బాధ్యతలు అప్పగించాలి. కానీ త్వరగా గమ్యం చేర్చాలన్న ఉద్దేశ్యంతో డ్రైవర్ బస్సులను వేగంగా నడుపుతూ తరచూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు. పలు బస్సులు ఫిట్‌నెస్ కూడా ఉండటం లేదని సమాచారం. కొత్త బస్సులకు రెండేళ్లకు ఒకసారి ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించుకోవాలి. కొంతకాలం

**ఏటా ఫిట్‌నెస్ చెక్ నిల్**

తర్వాత ప్రతియేటా ఫిట్‌నెస్ తప్పనిసరి సర్టిఫికేట్ పొందాలన్న నిబంధనలు ఉన్నా చాలామంది గాలికొదిలేస్తున్నారు. నూటికి 90 శాతం ట్రావెల్స్ బస్సులకు ఫుల్ ఇన్సూరెన్స్ ఉంటుంది. కొంతమంది మాత్రం ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. ప్రమాదాల్లో భారీగా ప్రాణనష్టం వాటిల్లితే ట్రావెల్స్ యజమానులు ఇబ్బందులకు గురి కాకతప్పదు.

**నియంత్రణపై స్పీడ్‌గన్ గురి లేదా?**

జాతీయ రహదారులపై వేగ నియంత్రణ ఎంతో అవసరం. పలు రహదారులపై వేగనియంత్రణకు స్పీడ్‌గన్స్ ఏర్పాటు చేశారు. కానీ జాతీయ రహదారుల్లో ఎక్కడా అవి కనిపించడం లేదు. దానివల్ల మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్నారు. రాత్రిపూట నిత్యం ద్విచక్రవాహనాలను ఢీకొంటూ వెళుతున్నాయి. చాలామంది మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం వేగనియంత్రణకు పెద్దగా చర్యలు చేపట్టడం లేదు. కర్నూలు వద్ద జరిగిన ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడం వల్లనే బస్సులోకి మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున ప్రాణనష్టం వాటిల్లింది.

**ట్యాక్స్ చెల్లించడంలో కక్కుర్తి ఇలా..**

పలు ట్రావెల్స్ బస్సుల్లో అదనపు సీట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆల్ ఇండియా పర్మిట్ ఉన్న బస్సులలో సీటుకు రూ.4 వేల టాక్స్‌ను రవాణాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఒకటి, రెండు జిల్లాలకే పరిమితం అయితే కాస్త తక్కువ ట్యాక్స్ నిర్ణయిస్తారు. ఈ ట్యాక్స్ చెల్లించడంలో కక్కుర్తి పడే కొంమంది యజమానులు అదనంగా రెండు, మూడు కుర్చీలను వేసి ఛార్జీలు వసూలు చేస్తారు.

**ఇక ప్రైవేటు ట్రావెల్స్ తాట తీస్తాం : పొన్నం**

ఇకపై నిబంధనలు పాటించకుంటే హత్యానేరం కింద కేసులు నమోదు చేస్తామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కర్నూలు బస్సు సంఘటనపై స్పందించిన ఆయన మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. అయితే, బస్సుల నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదని మండిపడ్డారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహించి ప్రమాదాలకు గురి చేసే బస్సు ఓనర్లపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బస్సుల వేగంపై కూడా తగిన చర్యలు చేపడతామన్నారు. బస్సు బయలుదేరిన సమయం నమోదు చేసుకుని గమ్యం చేరుకున్న వేళలను కూడా కృత్రమ మేధస్సు ద్వారా నమోదు చేయిస్తామని తెలిపారు.

**జిల్లాలోని ప్రైవేటు బస్సుల్లో భద్రత ఎంత?**

జిల్లాలో స్కూళ్ల, ట్రావెల్స్ నిర్వహణలో సుమారు అరవై వరకు బస్సులు ఉంటాయి. వాటి ఫిట్‌నెస్, డ్రైవర్ల లైసెన్స్‌లను పరిశీలించేందుకు జిల్లా రవాణాశాఖ నడుం బిగించింది. తాజా సంఘటన నేపథ్యంలో జిల్లా అంతటా వాహనాల తనిఖీ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

డ్రైవర్లకు కచ్చితంగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలి. వారికి లైసెన్స్‌లు ఉన్నాయా, రెన్యువల్స్ చేసుకున్నారా లేదా కోణంలో పరిశీలించనున్నారు.

బస్సు ప్రమాదం నుంచి బయట పడిన అశోక్

### అద్దాలు పగలగొట్టి.. బయటికి దూకి..

కర్నూలు బస్సు ప్రమాదంలో ప్రాణాలు కాపాడుకున్న రంగారెడ్డి జిల్లా వాసి

**రంగారెడ్డి అర్బన్ అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్ల వారు జామున జరిగిన ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా వాసి అశోక్ సేఫ్‌గా బయటపడ్డాడు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో బయ లు దేరారు. బస్సు కర్నూల్ జిల్లా సమీపంలో ఈ ప్రమాదానికి గురై అగ్నికి ఆహుతైన ప్రైవేటు ట్రావెల్ బస్సు సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన యువకుడు కదారి అశోక్ మృత్యుంజయుడుగా బయటపడ్డాడు. అనంతపురంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న ఆయన పండుగకు స్వగ్రామానికి విచ్చేసి విధులకు హాజరయ్యేందుకు హైదరాబాదు నుండి బెంగుళూరు వెళ్తున్న ప్రైవేటు బస్సులో గురువారం అనంతపురంకు బయలుదేరి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు తండ్రి పర్వతాలు, తల్లి బాలమని తెలిపారు. తెల్లవారుజామున జరిగిన ప్రమాదాన్ని పసిగట్టిన ఆయన బస్సు అద్దాలు పగలగొట్టి బయటికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడని వారు చెప్పారు. ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఆయన కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొందినట్లు వారు వివరించారు. ప్రమాదం నుంచి బయటపడిన ఆయన కుటుంబ సభ్యులకు తాను క్షేమంగా ఉన్నానని ఫోన్ ద్వారా సమాచారం అందివ్వడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.



## చేప పిల్లలకూ లెక్కల్లేవ్

గత ప్రభుత్వం మత్స్యకారులను పట్టించుకోలేదు

చెరువుల్లో ఎన్ని వదిలారో ఎవరికీ తెలియదు

కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 123 కోట్ల నిధులు కేటాయించింది

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలకు ఆర్థిక భరోసా

రూ.కోటి 40 లక్షల ఉచిత బీమా సౌకర్యం

మత్స్యకారుల సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**కోట్‌పల్లి, అక్టోబరు, 24, ప్రభాతవార్త;** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పెను మార్పులు తీసుకువస్తోందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి ప్రాజెక్టులో మూడు రకాలతో కూడిన 10 లక్షలకు పైగా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో

మిగతా 4లో

## వారి త్యాగాలు మరింత బాధ్యత పెంచాయి

పోలీస్ అమర వీరుల దినోత్సవంలో ఎస్పీ నారాయణరెడ్డి



వ్యాస రచన పోటీలను పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమర వీరుల త్యాగం మరువ లేనిదని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాల ు ఫణంగా పెట్టిన అమర వీరుల త్యాగాల ు స్మరించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విధి నిర్వహణలో దేశం కోసం, రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాల ు ఎప్పటికీ మర్చి పోకూడదని అన్నారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందిని

మిగతా 4లో

## కిల్లర్ డాగ్స్

నాగులపల్లిలో దడ పుట్టిస్తున్న వీధి కుక్కలు

సునకాల కాటుతో 10 మేకపిల్లలు మృతి

బాధిత కుటుంబానికి రూ.50 వేలు నష్టం



చనిపోయిన మేక పిల్లలను చూపిస్తున్న బాధితులు

**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని నాగులపల్లిలో గత ఆరు నెలలుగా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసిన కుక్కల గుంపు కనబడటంతో గ్రామస్థులు భయంతో వణికి పోతున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు. నాగులపల్లి గ్రామానికి చెందిన

మిగతా 4లో

## వేగవంతంగా అమృత్ భారత్

ఏడిఆర్ఎం ముత్యాల నాయుడు

రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనుల పరిశీలన

**తాండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** రైల్వే స్టేషన్‌ల అధునీకరణ కోసం కేంద్రం అమలు చేస్తున్న అమృత్ భారత్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాది మార్చి లోపు ఆధునీకరణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరిగిందని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్ఎం ముత్యాల నాయుడు అన్నారు. అమృత్ భారత్ కింద తాండూరు రైల్వేస్టేషన్ ఆధునీరణకు కేంద్రం రూ.24కోట్లు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం రైల్వే శాఖ సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్ఎం ముత్యాల నాయుడు తాండూరు రైల్వే స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. రైల్వే అధికారులతో కలిసి అమృత్ భారత్



రైల్వేస్టేషన్‌ను సందర్శిస్తున్న ఏడిఆర్ఎం

కింద చేపట్టిన ఆధునీకరణ పనులను పరిశీలించారు. స్టేషన్

మిగతా 4లో

## అంగన్‌వాడీల్లో అన్నీ సమస్యలే!

టీచర్లు, గదుల కొరత

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆవేదన

**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తూంకుంట మున్సిపాల్టీల పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని తూంకుంట, సింగాయిపల్లి, హకీంపేట్ ప్రాంతాలలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాలను, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆమె పరిశీలించారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగ సరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్యా సదుపాయాలను, దుస్తులను, పుస్తకాలను, మధ్యాహ్న భోజనంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు గదుల



తూంకుంట మున్సిపాల్టీలోని అంగన్‌వాడి సెంటర్‌ను తనిఖీ చేస్తున్న గోగుల సరిత

కొరత, ఉపాధ్యాయుల కొరత ఉందని, టాయిలెట్లు నిర్మాణం పూర్తి జరిగినా బిల్లులు విడుదల కాకపోవటంతో

మిగతా 4లో

## రేపు లైసెన్సు సర్వేయర్ల పరీక్ష

పకడ్బందీ ఏర్పాట్లకు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశం

**వికారాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్‌ల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన చాంబర్ లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేయర్ల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

మిగతా 4లో



అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

## రైతులకు డ్రోన్ వినియోగంపై శిక్షణ

**మంచాల, అక్టోబరు 24 ప్రభాతవార్త :** మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలో జాతీయ మెట్ట పరిశోధనా సంస్థ క్రీడా (సి.ఆర్.ఐ.డి.ఏ)(కె.వి.కె) వారి ఆధ్వర్యంలో ఇఫ్కో సంస్థ సహకారంతో వ్యవసాయంలో డ్రోన్ ద్వారా ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.వి.కే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఎరువుల, పురుగు మందుల పిచికారిలో డ్రోన్ల వినియోగము చాలా లాభదాయకమని అలాగే కచ్చితత్వంతో కూడుకొని పంటలకు ఎక్కువగా మేలు చేస్తుందని తెలియచేశారు.మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంచుకొని పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని అలాగే నాణ్యమైన పంటను పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతుబల్వంత్ రెడ్డి పొలంలో టమాట పంటపై డ్రోన్ సహాయంతో నానో ఎరువులను పిచికారి చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్,డాక్టర్ సుధీర్, డాక్టర్ గోపాలకృష్ణారెడ్డి, డాక్టర్ విజయకుమార్, ఏ.ఈ.ఓ సాయి సిరి, రైతులు అన్నపూర్ణ, సుధాకర్ , శ్రీను, అశోక్ రెడ్డి, రాములు మున్నగు వారు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్రానిదే బాధ్యత



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బిసి సంఘాల నాయకులు

**మంచాల, అక్టోబరు 24 ప్రభాతవార్త :** మంచాల మండలం ఆరుట్లలో బి.సి రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కంబాలపల్లి భాస్కర్ అధ్యక్ష వహించారు.స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ జనాభా లెక్కలో 60 శాతం ఉన్న బీసీలు రిజర్వేషన్లు పొందడంలో చాలా వెనుకబడిఉన్నామని, జనాభా ప్రతిపాదిక మీద రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీలో 42 శాతం కల్పిస్తూ తీర్మానం చేసినా గవర్నర్ దాన్ని ఆమోదించలేదని అన్నారు.తక్షణమే బిల్లుపై సంతకం పెట్టి రాష్ట్రపతి కి పంపించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు కాంగ్రెస్ ఎంపీలు 8 మంది ఎంఐఎం ఎంపీ ఒకరు మొత్తం 17 మంది కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో రాజ్యసభలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ వచ్చేలా చూడాలని,రాజనామా చేసైనప్రతి ఒక్కరిని ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా చూడాలని అన్నారు.లేదంటే ప్రజాక్షేత్రంలో దోషులుగా మిగిలిపోతారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ పై బిల్లు పాస్ చేయాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎం.పీ.టీ.సీ బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులుచీరాల రమేష్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు కావలి బుగ్గ రాముడు,మాజీ ఆప్షన్ సభ్యులు మంచాల్ సలాం,ఇసుబ్ అలీ, అడ్వకేట్ మంకు మురళి, మాడుగుల కృష్ణ,గుడిమల్లి చంద్రయ్య ముదిరాజ్,అనంగళ్ళ పరమేష్, ప్రజాగళం దామెర భూపాల్, గొర్ల కాపరి అధ్యక్షులు చిందం జంగయ్య, చిందం శ్రీశైలం, ఉదరి నరసింహ, మంకు వినోద్, నూకం సత్తయ్య, దాసరమోని మారయ్య, కాటి బీరప్ప, రావుల చంద్రయ్య, యాదయ్య, నూతన గంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి నియోజకవర్గ ఇన్‌చార్జిగా సీమల రమేష్



ఎమ్మెల్సీ కవిత బోకే అందజేస్తున్న సీమ రమేష్ కురుమ

**కేశంపేట అక్టోబర్ 24 ప్రభాతవార్త :** జాగృతి షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జిగా కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామానికి చెందిన సీమల రమేష్ కురుమ నియమితమయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఆయనకు జాగృతి అధ్యక్షురాలు కవిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన నియోజకవర్గ బాధ్యతను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి పల్లెలో జాగృతిని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అతి త్వరలో నిర్వహించబోయే కవిత పాదయాత్రకు భారీ స్థాయిలో జన సమీకరణ చేస్తానన్నారు.

## తూర్పుగడ్డ తండా వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

**కేశంపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తూర్పుగడ్డ తండాకు చెందిన కేతవత్ థార్యా (50) అనే వ్యక్తి అదృశ్యమాయ్యడని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ నెల 21న ఉదయం 10:30 గంటల సమయంలో తన భార్యతో గొడవ పడిన థార్యా ఇంటి నుండి వెళ్లిపోయాడు. శుక్రవారం వరకు ఇంటికి తిరిగి రాలేదు. వ్యక్తి ఎత్తు 5 అడుగులు 3 అంగుళాలు, వర్ణం గోధుమవర్ణం, ధరించిన దుస్తులు బ్లాక్ కలర్ ప్యాంటు, వైట్ కలర్ షర్టు అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన కుమారుడు కేతవత్ తూకారం చుట్టుపక్కల, బంధువుల లను అడిగి తెలుసుకోగా తండ్రి ఆచూకీ లభించకపోవడంతో కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు. సందర్భంగా సిఐ నరహరి మాట్లాడు గల్లంతైన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన వారు లేదా చూసిన వారు వెంటనే కేశంపేట పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్లు 8712567699, 8712663331కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు.

## ఆయా పోస్టు దరఖాస్తులకు ఆహ్వానం

**దౌల్తాబాద్,అక్టోబరు 24,ప్రభాతవార్త:** నూతన జాతీయ విద్యా విధానం 2020 అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరానికి గాను పీఎం శ్రీ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల దౌల్తాబాద్ నందు పూర్వ ప్రాథమిక తరగతులైన నర్సరీ, ఎల్‌కెజీ, యుకేజీ తరగతులు ప్రారంభించడానికి ఒక ప్రైమరీ టీచర్, ఒక ఆయా పోస్టుకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం వెంకటయ్య శుక్రవానరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ..ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక గ్రామ నివాసి అయి ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలని,ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక గ్రామవాసి అయి ఏడవ తరగతి పూర్తి చేసి ఉండాలని అన్నారు.18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళ అభ్యర్థులు ఈ పోస్టులకు 28-10-2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం
### రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి శ్రీహరి

**తాండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరులో రూ.50లక్షల నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి ముఖ్య అథితిగా పాల్గొని బవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి బీసీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. తాండూరులో ముదిరాజ్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. ముదిరాజ్‌లతో పాటు బీసీ, వెనుకబడిన అన్ని వర్గాల ప్రజలు తమ పిల్లలను చదివించి వృద్ధిలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తాండూరులో క్రీడా మైదానం ఏర్పాటుకు రూ.5కోట్లు నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అంతేకాకుండా యువతకు, మహిళలకు వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరిచేలా తాండూరులో సెట్‌విన్ సంస్థ ఏర్పాటుకు రూ.2కోట్లు నిధులు



ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీహరి

కేటాయిస్తామని తెలిపారు. సెట్ విన్ సంస్థ సర్టిఫికేట్లు పొందిన వారు జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో ఉంద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందని అన్నారు. యువత మత్తు, గంజాయి వంటి వ్యసనాలను వదిలి క్రిడా మైదానం వైపు రావాలని సూచించారు. తాండూరు అభివృద్ధికి ఎళ్లవేళల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముదిరాజ్‌ల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ముదిరాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామి ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం భవన నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్తాపన చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిల సహకారంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రికేట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మత్స్య కార్పోరేషన్ మెట్టు సాయికుమార్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహరాజ్, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, జిల్లా అధికారులు, పార్టీ నేతలు, ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోకండి

### ....తక్కువ రేటుకు అమ్ముకోవద్దు
### ...కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్ముకొని పంటలను అమ్ముకుని మోసపోవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల మోసపూరిత మాటలను నమ్మి తక్కువ రేటుకు పంటలను అమ్ముకోవద్దన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. వర్షాకాలంలో యూరియా సరఫరా లో కొన్ని ఇబ్బందులు కలిగిన ప్రభుత్వం అందరికీ



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

యూరియా అందించేందుకు కృషి చేసిందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. నాణ్యత గల పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ను వారం రోజుల లోపల వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రైతు ఆధార బాదరబడి దళారుల మాటలు నమ్మి బయట అమ్ముకోవద్దని సూచించారు. పంట చేతిరాక ముందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వై స్ చైర్మన్ బాబర్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, కరుణాకర్, తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏవో శిరీష, ఎంపీఓ కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, నాయకులు జగదీశ్వర్,శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి,అనసూయమ్మ, రాణి, గిరియాదవ్, కోడూరు రాములు,పర్వతాలు,పాండు,నాగేశ్వర్, ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రకాష్ గౌడ్, గ్యార సురేష్, పల్లాటి కృష్ణయ్య, రాజేందర్ రెడ్డి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవాలయాలు శాంతికి నిలయాలు

**కడ్తాల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** దేవాలయాలు శాంతి, ఆధ్యాత్మికతకు నిలయాలు అని టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కడ్తాల మండలంలోని కానుగుబావి తండాలో తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి, శాంతిని అందించే గొప్ప నిలయాలని, ఆలయాల అభివృద్ధికి అందరం సహకారం అందించాలని కోరారు. మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తూ, భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న తుల్జా భవాని మాతా దేవాలయ అభివృద్ధికి తండా వాసుల, స్థానిక నాయకుల కోరిక మేరకు రూ.3 లక్షల విరాళం అందిచినట్లు చెప్పారు. మొదటి విడతగా లక్ష రూపాయలను చెక్ రూపంలో నిర్వాహకులకు అందజేశారు. రెండో విడతగా ఆలయానికి రూ.2 లక్షలతో పెయింటింగ్ పనులకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు



తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రాఘవేందర్ రెడ్డి

ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్, నర్సింగ్, లక్ష్మణ్, నరేష్, జన్య, రాజు, దేవుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అండగా ఉంటా

### ..విద్యావంతులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోండి
### ..సాఫ్ట్‌వేర్ రంగ ప్రముఖుడు వెంకటేష్

**యాచారం, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తనను ఆశీర్వదిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి యాచారం మండల ప్రజలకు అండగా ఉంటానని స్థానిక ప్రముఖ విద్యావంతుడు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గోరటి వెంకటేష్ హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కృషి చేస్తానని తెలిపారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలు తీర్చడంలో తన శక్తి వంచన లేకుండా నిరంతరం పని చేస్తానన్నారు. తనను నందివనపర్తి ప్రజలు ఆశీర్వదించాలని కోరుతున్నట్టు తెలిపారు. రాజ్యాంగపరంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి స్థానిక ఎన్నిక బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తమది సామాన్య మధ్యతరగతి కుటుంబమని.. పేదల కష్టాలు తనకు క్షుణ్ణంగా తెలుసని చెప్పుకొచ్చారు. తన తండ్రి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వంట పని చేస్తూ కుటుంబాన్ని పోషించారని గుర్తుచేసుకున్నారు. తనకు చిన్నప్పటి నుంచి చదువు పట్ల ఆసక్తి ఉందని.. 5వ తరగతి నుంచి ఇంటర్ విద్య వరకు నవోదయలో చదివానని తెలిపారు. ఇంటర్‌లో ఎం బైపీసీ కోర్సు తీసుకుని కష్టపడి చదివానని, ఇంటర్ తర్వాత, ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేశానని తెలిపారు. ఎన్నో సాఫ్ట్వేర్ కంపెనీల్లో ఉద్యోగం చేశానని, సాంకేతిక నైపుణ్యంతో సాఫ్ట్వేర్ ఉద్యోగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నానని చెప్పారు. దాదాపు పది రాష్ట్రాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించానని, సౌదీ, దుబాయ్ వంటి ఇతర దేశాల్లో కూడా పని చేసి మెప్పించానని తెలిపారు. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మోస్ క్షి పణి తయారీ చేసేటప్పుడు అప్రెంటిస్షిప్ శిక్షణలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడుగుపెట్టి తన మార్క్ కొనసాగిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా నంది వనపర్తి సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ రావడంతో ఎన్నికల బరిలో నిల్చోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. చదువుతో, విజ్ఞానంతో ఎన్నో విజయాలు సాధించవచ్చు అని, అందుకోసం గ్రామంలో ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థుల నుంచే చదువుపై ఆసక్తి పెరిగేలా, నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి కమ్యూనిటీ భవనాల్లో కంప్యూటర్లు అందించి, గ్రామంలో ఉండే విద్యావంతులైన విద్యార్థులచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తామని, శిక్షణ ఇచ్చిన విద్యావంతులైన గ్రామస్తులకు వేతనాలు అందించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోరటి వెంకటేష్

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు, యువతలో ఉన్న టాలెంట్ ను వెలికి తీసే ప్రతి ఒక్క కళ కు రూపుదిద్దేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్, గ్రామ లైబ్రరీ, క్రీడా సామాగ్రితో సమకూరిన అవుట్డోర్, ఇండోర్ ఆటలను ఆడిస్తూ, టోర్నమెంట్లు నిర్వహించి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తానని తెలిపారు. అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పనిచేస్తానని నంది వనపర్తి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం నంది వనపర్తి ప్రజలను కోరారు.

# గోరక్షకులపై దాడులను అరికట్టాలి

### కాల్పులు జరిపిన నిందితుడ్ని వెంటనే అరెస్ట్ చేయండి
### : బిజెపి నేతల డిమాండ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 24, ప్రభాతవార్త :** గోరక్షకునిపై కాల్పులు జరిపిన నిందితున్ని వెంటనే అరెస్ట్ చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి రూరల్, అర్బన్‌ల అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, డాక్టర్ ఎస్. మల్లారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని జిల్లా బిజెపి నాయకుల బృందం కలిసి ఘట్‌కేసర్ (పోచారం) ప్రాంతంలో ఇటీవల గోరక్షకునిపై కాల్పులు జరిపిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి రూరల్, అర్బన్‌ల అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, డాక్టర్ ఎస్.మల్లారెడ్డిలు మాట్లాడుతూ గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు కాల్పులు జరపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎంఐఎం గుంపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గోవులను అక్రమంగా తరలించే మాఫియాపై ప్రత్యేక దళం ఏర్పాటు చేయాలని వారు అన్నారు. భవిషత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేదీన ఘట్‌కేసర్ (పోచారం) ప్రాంతంలో గోవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకితో కాల్పులు జరిపినట్లు వారు ఆరోపించారు. ఈ ఘటనను యావత్ తెలంగాణ రాష్ట్రం ఖండిస్తుందన్నారు. గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న అతనిపై కాల్పులు జరపటం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావాలపై దాడిగా పరిగణిస్తున్నట్లు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంఐఎం దాడులు పెరిగాయని, అక్రమ మాంసం రవాణ మాఫియా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్తులను కాపాడుతుందని వారు ఆరోపించారు. గోరక్షకునిపై కాల్పులు జరిపిన వ్యక్తి ఓల్డ్‌సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసినా..ప్రభుత్వ మౌనం వహిస్తుందని వారు విమర్శించారు. ఇదీ ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ



అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి రూరల్, అర్బన్‌ల అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, డాక్టర్ ఎస్.మల్లారెడ్డి

స్నేహబంధానికి నిదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎంఐఎం గుండాలను ప్రోత్స హిస్తుందో, గోరక్షకులపై హింసకు వంతపాడుతుందో అనే దానికి నిదర్శంగ ఉందన్నారు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, రియల్‌ఎస్టేట్ రంగం సాధరణ ప్రజలు అందరు కూడ బెదిరింపులకు గురవుతున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిందితున్ని అరెస్ట్ చేయాలని, గోరక్ష సంరక్షణ చట్టాలను అమలు చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి రూరల్,అర్బన్ శాఖల అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, డాక్టర్ ఎస్.మల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. గోరక్షకులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం స్పందించి వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని వారు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు జిల్లాల తిరుమలరెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, తూంకుంట మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, జిల్లా

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### : చందు నాయక్

**యాచారం అక్టోబర్24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులతో సిఐటి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ హాజరై మాట్లాడుతూ..కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలు కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ముందుకు తీసుకువస్తున్నారని అన్నారు. దశాబ్ద కాలం కార్మికుల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.మాల్ వ్యవసాయ మార్కెట్ లో హమాలీ కార్మికులకు కనీసం బాత్రూంలో లైట్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా త్రాగడానికి నీళ్ల కూడా మార్కెట్ కమిటీ పెట్టడంలో నిరక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. తక్షణమే హమాలి కార్మికులకు బాత్రూమ్, త్రాగడానికి మంచినీళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ప్రభుత్వం వర్తించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, డ్రస్సులు పండుగ సందర్భంగా బోనస్ లాంటివి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మాల్ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన హమాలి కార్మికుల సంఘం

ప్రతి హమాలీ కార్మికులందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.అనంతరం మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా కాయితీ యాదగిరి రెడ్డి,అధ్యక్షులుగా బట్టు సత్య నారాయణ,ప్రధాన కార్యదర్శిగా రెడ్డ మోని నరసింహ ,ఉపాధ్యక్షులుగా రెడ్డి మోని మహేష్, సుజాత, సహాయ కారదర్శులుగా కాగు నరసింహ, అబ్బయ్య, కోశాధికారిగా గునుగంటి చిన్న జంగయ్య, సలహాదారులుగా ఉడుగుడ్ల రాములుమొత్తం 41 మంది తోటి వ్యవసాయ హమాలి కార్మికుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

